# మోనోక్లోనల్ యాంటీబాడీ ట్రీట్‌మెంట్‌అంటే ఏమిటి?

**మీకు తీవ్రమైన కొవిడ్-19 అస్వస్థతకు ప్రమాదం ఉండి, మీరు కొవిడ్-19 కొరకు పాజిటివ్‌గా టెస్ట్ చేయబడినా లేదా పాజిటివ్‌గా టెస్ట్ చేయబడ్డ ఎవరితోనైనా క్లోజ్ కాంటాక్ట్ అయితే, మీరు మోనోక్లోనల్ యాంటీబాడీ(mAb) చికిత్సను పరిగణించవచ్చు.** మీ వయస్సు, ఆరోగ్య చరిత్ర మరియు మీకు రోగలక్షణాలు ఎంత కాలం నుంచి ఉన్నాయనే దానిపై ఆధారపడి కొవిడ్-19కు చికిత్స చేయడానికి మీరు mAb చికిత్స పొందడానికి అర్హులు కావొచ్చు.

mAb చికిత్స కొవిడ్-19కు కారణమయ్యే వైరస్ మీ శరీరంలోని కణాలలోకి ప్రవేశించకుండా నిరోధించగలదు, మీ శరీరంలోని వైరస్ మొత్తాన్ని పరిమితం చేస్తుంది. అంటే మీకు రోగలక్షణాలు తేలికపాటిగా ఉండవచ్చు, మీరు ఆసుపత్రిలో ఉండాల్సిన అవసరాన్ని తగ్గించవచ్చు.

mAb చికిత్స దిగువ పేర్కొన్న వ్యక్తులకు సాయపడవచ్చు:

- మరింత తీవ్రమైన రోగలక్షణాలు పొందడానికి అధిక రిస్క్ ఉంది **మరియు**
- 7 రోజులు లేదా అంతకంటే తక్కువ రోజుల నుంచి రోగలక్షణాలతో కొవిడ్-19 టెస్ట్ కొరకు పాజిటివ్‌గా టెస్ట్ చేయబడ్డారు **లేదా**
- ఇటీవల పాజిటివ్‌గా టెస్ట్ చేయబడ్డ ఎవరితోనైనా క్లోజ్ కాంటాక్ట్ అయ్యారు

## • మోనోక్లోనల్ యాంటీబాడీ అంటే ఏమిటి?

మీ శరీరం సంక్రామ్యతకు విరుద్ధంగా పోరాడటానికి యాంటీబాడీస్‌ని సహజంగా తయారు చేస్తుంది. అయితే, మీ శరీరంలో కొవిడ్-19ని కలిగించే SARS-CoV-2 వంటి నావెల్(లేదా కొత్త) వైరస్‌ని గుర్తించేందుకు యాంటీబాడీలు డిజైన్ చేసి ఉండకపోవచ్చు. నిర్ధిష్ట సంక్రామ్యతకు విరుద్ధంగా పోరాడటానికి మోనోక్లోనల్ యాంటీబాడీస్ లేదా mAbsలను ప్రయోగశాలలో తయారు చేస్తారు (ఈ సందర్భంలో, SARS-CoV-2) వాటిని ఇన్‌ఫ్యూజన్‌గా నేరుగా మీ శరీరంలోనికి ప్రవేశపెడతారు. మీరు తీవ్రమైన రోగలక్షణాలకు లేదా ఆసుపత్రిలో ఉండాల్సిన అధిక ప్రమాదం ఉన్నట్లయితే mAb చికిత్స సాయపడవచ్చు.

కొవిడ్-19 కొరకు mAb చికిత్స కొవిడ్-19 కంటే విభిన్నమైనది. వ్యాక్సిన్ మీ శరీరం యొక్క సహజ రోగనిరోధక ప్రతిస్పందనను ప్రేరేపిస్తుంది, కానీ వైరస్ వ్యతిరేకంగా తగినంత ప్రతిరోధకాలను అభివృద్ధి చేయడానికి దీనికి వారాలు పడుతుంది. అందువల్ల, మీకు వైరస్ ఉంటే, mAb చికిత్స తనను తాను కాపాడుకోవడానికి అవసరమైన యాంటీబాడీస్‌ని మీ శరీరానికి ఇస్తుంది. mAb చికిత్స వ్యాక్సిన్ నుండి రోగనిరోధక శక్తి అవసరాన్ని భర్తీ చేయదు, కానీ మీరు తీవ్రమైన కోవిడ్-19 అభివృద్ధి చెందే ప్రమాదం ఉంటే ఇది మీకు సాయపడుతుంది.

## • మోనోక్లోనల్ యాంటీబాడీ చికిత్స వల్ల నాకు అస్వస్థత కలుగుతుందా?

యాంటీబాడీ చికిత్సల్లో ఎలాంటి లైవ్ వైరస్ ఉండదు, అందువల్ల mAb చికిత్స నుంచి మీరు కొవిడ్-19ని పొందుతారనే ప్రమాదం ఉండదు. అయితే, యాంటీబాడీ చికిత్సతో దుష్ప్రభావాలు ఉండవచ్చు దయచేసి సంభావ్య దుష్ప్రభావాల గురించి మరియు మీరు వాటిని అనుభూతి చెందితే ఏమి చేయాలనే దాని గురించి మీ ఆరోగ్య సంరక్షణ ప్రదాతతో మాట్లాడండి.

- ## మోనోక్లోనల్ యాంటీబాడీస్‌చికిత్సకు నాకు అర్హత లేనట్లయితే నేను ఏమి చేయాలి?

mAb చికిత్స కొరకు మీరు అర్హులు కాదని మీ ఆరోగ్య సంరక్షణ ప్రదాత నిర్ణయించవచ్చు. దీనికి అనేక కారణాలు ఉండవచ్చు. మీరు అన్ని అర్హతా ప్రమాణాలను కలిగి ఉండకపోవచ్చు, లేదా మీకు mAb చికిత్సకు అనర్హులను చేసే అంతర్లీన ఆరోగ్య పరిస్థితి ఉండవచ్చు. ఇతర చికిత్స ఎంపికల కొరకు మీ ఆరోగ్య సంరక్షణ ప్రదాతను అడగండి:

- ## నేను మోనోక్లోనల్ యాంటీబాడీస్‌ని ఎలా పొందవచ్చు?

దశ 1: 7 రోజులు లేదా అంతకంటే తక్కువ రోజులకు కోవిడ్-19 కొరకు పాజిటివ్‌గా టెస్ట్ చేయబడటం

దశ 2: మీ ఆరోగ్య సంరక్షణ ప్రదాత నుంచి రిఫరల్ పొందండి.

దశ 3: లభ్యమయ్యే ఫ్యూజన్ సెంటర్‌ని కనుగొనండి

mAb పొందడానికి మీకు చికిత్స చేసే ఆరోగ్య సంరక్షణ ప్రదాత ద్వారా రిఫరల్ చేయాలి మరియు లభ్యమయ్యే ఇన్‌ఫ్యూజన్ లొకేషన్‌లకు డైరెక్ట్ చేయాలి. **మీకు హెల్త్‌కేర్ ప్రొవైడర్ లేనట్లయితే**, మీ రోగలక్షణాలు మరియు చికిత్స గురించి ఎవరితో మాట్లాడాలనేది తెలుసుకోవడానికి 1-877-332-6585 వద్ద Combat COVID Monoclonal Antibodies Call Center (కాంబాట్ కోవిడ్ మోనోక్లోనల్ యాంటీబాడీస్ కాల్ సెంటర్) కు కాల్ చేయండి.

DOH 825-031 March 2022 Telugu

ఈ డాక్యుమెంట్‌ని మరో ఫార్మెట్‌లో అభ్యర్థించడానికి, 1-800-525-0127కు కాల్ చేయండి. బధిరులు లేదా వినటం కష్టంగా ఉండే వినియోగదారులు, దయచేసి 711 (Washington Relay)కు కాల్ చేయండి లేదా mailto:ecivil.rights@doh.wa.gov కు ఇమెయిల్ పంపండి.